# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 172 | వరంగల్ | శుక్రవారం, 27 మార్చి 2026 | పేజీలు : 02






గూడూరు టు జగద్గిరిగుట్ట బస్సు ప్రారంభం 2




## బీఆర్ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లోకి..

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో చేరిక

**తొర్రూరు, పాలకుర్తి వాణి :** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సమక్షంలో మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం పెద్ద మంగ్యతండ సర్పంచ్ రామ్ లాల్ కాంగ్రెస్ లో చేరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యనాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ పాల్గొన్నారు.

# చర్చలకు బదులు గొప్పలా?

- మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
- దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
- సభలో బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి



**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆరఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది. కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆరఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.


**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# బచ్చన్నపేటలో కలెక్టర్ బిజీబిజీ పర్యటన

**బచ్చన్నపేట, పాలకుర్తి వాణి:** గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది రిజిస్టర్, ఓపి రిజిస్టర్, పిల్లల వార్డు, ఇన్ పెషేంట్ వార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు. రాఘవాపూర్, మన్సాన్ పల్లి, లింగంపల్లి, కొన్నె, రామచంద్రాపురం, ఇటిక్యాల పల్లి గ్రామాల్లో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పర్యవేక్షించారు. మన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేపట్టారు.

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్

**మహబూబాబాద్, పాలకుర్తి వాణి:** కురవి మండలంలోని రాజోలులో గొడవ సంఘటనలో కురవి పోలీసులు తక్షణమే స్పందించారు. బాధితురాలి ఇంటి వద్దనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమ నిబద్ధతను చాటుకున్నారు. పోలీసుల వేగవంతమైన చర్యలను స్థానిక ప్రజలు ప్రశంసించారు. కొమ్మరాజుల వీరభద్రమ్మ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆమె ఇంటి ముందు ఆటో నిలిపే విషయంలో పొరుగువారైన గుంజ రాజు, గుంజ యశోద వారి కుమారుడు సురేష్‌తో వివాదం చోటుచేసుకుంది. ఈ గొడవ క్రమంలో ముగ్గురు కలిసి ఆమెపై చేతులతో, కర్రతో దాడి చేశారు. చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, పోలీస్ సిబ్బంది ఆలస్యం చేయకుండా బాధితురాలి ఇంటికే చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అక్కడే బాధితురాలి నుండి పిర్యాదు స్వీకరించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు.



## సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవ వేడుకలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా ఆరుద్రోత్సవ కార్యక్రమం వైవోపేతంగా నిర్వహించారు. మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య స్వామివారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు విశేష పుష్పాలంకరణ గర్భాలయ దీపోత్సవం విశేష హారతులు నక్షత్ర హారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, దేవాలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న మరియు ముఖ్య అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు టు జగద్గిరిగుట్ట బస్సు ప్రారంభం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య ఉదయం నాలుగు గంటలకు గూడూరు నుండి జగద్గిరి గుట్ట వరకు బస్సు సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు గూడూరు నుండి ప్రారంభమై పాలకుర్తి మీదుగా తిరుమలగిరి, మోత్కూరు, భువనగిరి, ఉప్పల్ ఎక్స్ రోడ్ మీదుగా జగద్గిరిగుట్ట వరకు వెళ్తుందని అన్నారు. సాయంత్రము మూడు గంటలకు జగద్గిరిగుట్ట నుండి బయలుదేరి ఉప్పల్ ఎక్స్ రోడ్ మీదుగా భువనగిరి, మోత్కూర్, తిరుమలగిరి, పాలకుర్తి, గూడూరుకు రాత్రి 9 గంటల 30 నిమిషాల వరకు చేరుకుంటుందని అన్నారు.ఈ సదుపాయాన్ని గూడూరు, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. బస్సు సర్వీస్ కు సహకరించిన




యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్, ఒకటవ వార్డు మెంబర్ బోరెడ్డి మల్లారెడ్డి, ఐదవ వార్డ్ మెంబర్ బైరు సునీత, 11వ వార్డు మెంబర్ గుగ్గిళ్ళ సురేష్, కాంగ్రెస్ పార్టీ గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి దేవేందర్, అనుముల మహేందర్, పూజారి ఉమామహేశ్వర్, పులి రమేష్, యాదనాల రమేష్, కాసోజు జగన్నాథం, గడ్డి ఎల్లయ్య, జ్యోతి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





# పాలకుర్తి డీటీఫ్ నూతన కమిటీ ఎన్నిక

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి లో జరిగిన డీటీఫ్ మండల శాఖా సమావేశం లో డీటీఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ MD. షరీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ నివేదిక త్వరగా అమలు చేయాలని, మోడల్ స్కూల్స్, కేజీబివి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల డీటీయఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డీటీఫ్ మండల అధ్యక్షులుగా చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పి.శోభారాణి , పి.కమలాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవగిరి సూర్యప్రకాష్ , కార్యదర్శులుగా ఎస్. విజేందర్ , జి .ప్రణయ్, జిల్లా కౌన్సిలర్లుగా సిహెచ్. వెంకట చారి , ఆడిట్ కమిటి కన్వీనర్ ఎం శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

# సంగెం పీఎస్ సందర్శించిన సీపీ



**సంగెం, పాలకుర్తి వాణి :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు. అనంతరం సీపీ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపుల బంద్

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణలో చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ, ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాపారం నష్టాల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. చికెన్ ధరలు పెరిగినా, మధ్యవర్తుల విధానాల వల్ల తాము లాభపడడం లేదని వ్యాపారులు అంటున్నారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీలకు పలుమార్లు తెలియజేసినా, సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా చికెన్ షాపులను మూసి



వేస్తామని హెచ్చరించారు. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. చికెన్ షాపుల బంద్ వల్ల వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించి సమస్యను పరిష్కరించాలని వ్యాపారులు కోరుతున్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341